ఆరోగ్య శాఖ మంత్రికి సన్మానం


మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నేత ప్రభాకర్‌మాదిగ

మలక్‌పేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేసిన సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో పలువురు నేతలు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి ఘనంగా సన్మానించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, మాదిగలు, మాదిగ ఉపకులాల మదిలో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో రమేష్, నర్సింహ, కార్యకర్తలు ఉన్నారు.

ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు


ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఎంపీ నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, శ్రీధర్ రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, కాంతారావు, ప్రభాకర్, శంకర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాంరెడ్డి

చైతన్యపురి: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గడ్డిఅన్నారం డివిజన్‌కు చెందిన చిలుకూరి రాంరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో భవానీ శంకర్ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు. ఎంతో కాలంగా పార్టీకి సేవ చేస్తున్న రాంరెడ్డికి తగిన గౌరవం దక్కిందన్నారు. తనకు పార్టీ పదవి రావటం పట్ల రాంరెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, ఓంకార్, లక్ష్మీదేవి, సుబ్బారెడ్డి, కేశవ్, నగేష్ నాయక్, సుజాత, శ్రీధర్‌రెడ్డి, రాజేశ్వరి, టింకు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే టీబీ రహిత సమాజం

మలక్‌పేట: సమష్టి కృషితోనే టీబీ రహిత సమాజం సాధ్యమని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మార్చి 24న ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మలక్‌పేట ఏరియా ఆసుపత్రి టీబీ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలక్‌పేటలో టీబీ సమూల నిర్మూలన కోసం కృషి చేస్తామన్నారు. వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మలక్‌పేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, సూపర్‌వైజర్లు కిషన్‌రెడ్డి, గోపీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంపై వివక్ష తగదు

చంపాపేట: విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో నామమాత్రపు నిధులు కేటాయించడం దారుణమని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ అన్నారు. గురువారం ఆయన చంపాపేట డివిజన్ ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన 7.9 శాతం నిధులు ఉపాధ్యాయుల జీతాలకే సరిపోవన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, బీఎన్‌రెడ్డి, బాబూలాల్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

స్పా సెంటర్‌పై పోలీసుల దాడి

మలక్‌పేట: మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం స్పా సెంటర్‌పై సీసీఎస్ స్పెషల్ టీం పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.మలక్‌పేట గంజ్ సమీపంలోని సలీంనగర్‌లో ఓ వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా లావణ్య స్పా సెంటర్ నిర్వహిస్తున్నాడు. దీనిపై సమాచారం అందడంతో దాడి చేసిన సీసీఎస్ పోలీసులు కస్టమర్‌తో పాటు ఏడుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారిని తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సుధీర్ రెడ్డి హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

- బీజేపీ, కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లేదు
- ఉనికి చాటుకునేందుకు ప్రొటోకాల్ పేరుతో రభస
- బీజేపీ కార్పొరేటర్లు మధుయాష్కీతో అంటకాగుతున్నారు..
- బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ల ధ్వజం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు

వనస్థలిపురం: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెచ్చిన నిధులతోనే ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, ఆయనను విమర్శించే స్థాయి బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లకు లేదని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు అన్నారు. గురువారం వనస్థలిపురంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, పద్మానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించడం లేదని బీజేపీ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే హెచ్ఎండీఏ నుంచి నిధులు తీసుకువచ్చి చేపట్టిన పనులకు కూడా బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లను పిలవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే హెచ్ఎండీఏ, ఇరిగేషన్ శాఖల నుంచి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. జీహెచ్ఎంసీ కేవలం కార్పొరేటర్లకు మాత్రమే పరిమితం కాదని, ఎంపీ, ఎమ్మెల్యేలు అందులో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జీహెచ్ఎంసీ నుంచి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభివృద్ధిపనుల కోసం 95 శాతం నిధులు తీసుకువస్తే, కార్పొరేటర్లు 5 శాతం కూడా నిధులు తేలేకపోయారని వారు ఎద్దేవా చేశారు. బీజేపీ కార్పొరేటర్లు కేంద్రం నుంచి ఒక్క పైసా నిధులు విడుదల చేయించలేదన్నారు. గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో తమ ఉనికిని చాటుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రొటోకాల్ పేరుతో ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీ గౌడ్‌తో సన్నిహితంగా ఉంటూ ఎమ్మెల్యేపై బురదచల్లడమే తమ పనిగా పెట్టుకున్నారన్నారు. ఇకనైనా వారు తమ వైఖరి మార్చుకోకుంటే రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెపుతారని, ఎమ్మెల్యేను విమర్శిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రశాంత్‌గౌడ్, మిట్టా రాంమోహన్, రాంబాబు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బండ్లగూడ డిపోలో డయల్ యువర్ డీఎం

నాగోలు: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం బండ్లగూడ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బండ్లగూడ డిపో మేనేజర్ వెంకటేశం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ప్రయాణికుల ఇబ్బందులు ఇతర అంశాలపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు అందజేయవచ్చునని తెలిపారు. 9959224058 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/ టమోటా రూ.11, వంకాయ రూ.18, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.15, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.28, చిక్కుడుకాయ రూ.50, చామగడ్డ రూ.45, మునగ రూ.23, కందగడ్డ రూ.60, కీర రూ.21, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.37. శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

బీసీ రిజర్వేషన్ల బిల్లు అభినందనీయం


పాలాభిషేకం చేస్తున్న కోట్ల శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు

మలక్‌పేట: ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 24 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోద ముద్ర వేసిన సందర్భంగా పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోనగిరి చంద్రశేఖ్ ఆధ్వర్యంలో గురువారం మూసారంబాగ్‌లో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాలివాహననగర్ మ్యాక్సివిజన్ చౌరస్తాలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టారు. వారు మాట్లాడుతూ.. ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, ఉపాధి రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తరుణ్, ఎమ్మార్పీఎస్ నేత ప్రభాకర్‌మాదిగ, వినోద్‌కృష్ణ, రాంచందర్, నరేందర్, జంగయ్య, యాదగిరి, కుమార్, మధుసూదన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


నాలా శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్: డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమె సైదాబాద్‌లోని పూసల బస్తీ, ఎస్‌బీహెచ్ కాలనీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌బీహెచ్ కాలనీలోని నాలా పొంగి పొర్లుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ సిబ్బందిని రప్పించి నాలాలో పూడికతీత తీయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే స్థానికులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బీసీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన


కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి

మన్సూరాబాద్: బీసీ గురుకుల పాఠశాలల్లో గురుకుల పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన జరుగుతుందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన వివేకానందనగర్ కాలనీలోని జ్యోతిబా పూలే బాలికల బీసీ గురుకుల కళాశాలలో విద్యార్థినులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విద్యార్థులకు కంటి సమస్యను నివారించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, డాక్టర్లు అనిల్‌కుమార్, వీణ, శ్రీలత, నాయకలు హరీష్‌రెడ్డి, సిద్ధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి


వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నల్లగొండ శ్రీనివాస్

చాదర్‌ఘాట్: స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమభవనంలో మాట్లాడుతూ చత్తీస్‌గఢ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల తరహాలోనే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా

నాగోలు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. చైతన్యపురి డివిజన్ గణేష్‌పురి కాలనీ చెందిన మిలన్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతుండటంతో అతడి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం కోరుతూ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తాను సంప్రదించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ వారితో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ, 2.25 లక్షల ఎల్‌ఓసీని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్‌గుప్తా మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైనవారు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

10వ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

హయత్‌నగర్: 10వ తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు. హయత్‌నగర్ ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని 20 పరీక్షా కేంద్రాల్లో 4913 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపారు.

హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామివారి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. భక్తులు స్వామివారికి కానుకల రూపంలో 105 రోజులకు గాను రూ.40,83,498 లక్షల నగదు, 109 యూఎస్, కెనడా, సింగపూర్ డాలర్లు, 10 యూరోస్, 70 నేపాల్ కరెన్సీ, 10 అరబ్ దీరమ్స్, 10 పౌండ్స్‌లను సమర్పించారని ఆలయ ఈఓ లావణ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంబయ్య, సంతోష్‌కుమార్, శ్రవణ్‌కుమార్, సిబ్బంది రమాదేవి, వెంకటయ్య, వేణుగోపాల్, స్వాతి, మాజీ ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్ అన్నారు. సలీంనగర్‌లో జిల్లా ప్రధానకార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా, నియోజకవర్గ, డివిజన్ల వారీగా అన్ని మోర్చాల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేపడతామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నిరంజన్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మలక్‌పేట కన్వీనర్ గజానంద్, వెంకటేష్, బ్రహ్మం, శ్రీనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం

మన్సూరాబాద్: విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, ఎబివిపి ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం హయత్‌నగర్ ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య రాష్ట్ర అభివృద్ధికి పునాదిలాంటిదని, విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం ప్రజా ప్రభుత్వ లక్షణం కాదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు విద్యారంగంపై అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బడ్జెట్‌లో చేనేత రంగానికి మొండి చేయి


గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మిక సంఘం నేతల నిరసన

మన్సూరాబాద్: బడ్జెట్‌లో చేనేత రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ అన్నారు. బడ్జెట్‌లో చేనేత రంగాన్ని విస్మరించినందుకు నిరసనగా గురువారం సహారా ఎస్టేట్స్‌కాలనీ సమీపంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలతో నేత కుటుంబాలకు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అందుకు విరుద్ధంగా బడ్జెట్‌లో కేవలం రూ.371కోట్లు కేటాయించి చేనేత కుటుంబాలను మోసం చేసిందని ఆరోపించారు. చేనేత, పవర్‌లూమ్‌లకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామన్నారని, టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను పట్టించుకోలేదన్నారు. నేతన్న అభయ హస్తం, పొదుపునిధి, నేతన్న బీమా పథకాల ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరిగాయని, వేలాది కార్మికులు ఉపాధి కోల్పోయి వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు ముషం నరహరి, వర్కాల చంద్రశేఖర్, పెంటయ్య, శేఖరయ్య, శ్రీశైలం, గుండు గోవర్ధన్, రవికుమార్, తిరందాస్ జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


చలో ఇందిరాపార్కు కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

చైతన్యపురి: రవాణా రంగాన్ని రక్షించుకునేందుకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రైవేటు రోడ్డు రవాణా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కడారి రాములు, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య అన్నారు. ఈ మేరకు వారు గురువారం చలో ఇందిరాపార్కు ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగాగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రవాణా రంగ కార్మికులు ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితిలో ఉంటారన్నారు. వారందరికి కనీస వేతనాలు, చట్టబద్ధంగా వచ్చే సౌకర్యాలు లేవన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు సీహెచ్ వెంకన్న, జగదీష్, మహేష్‌గౌడ్, శ్రీను, వెంకటేశ్వర్‌గౌడ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం


మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్ ప్రసాద్

లింగోజిగూడ: టీబీ నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని బైరామల్‌గూడలోని గ్లెనిగల్ అవేర్ ఆసుపత్రి సీఓఓ కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 24న టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వైద్యులు సుధీర్ ప్రసాద్ మాట్లాడుతూ క్షయవ్యాధి(టీబీ) ప్రపంచంలోనే అత్యంత ప్రాణంతకమైన ఇన్ఫెక్షన్ వ్యాధిగా మిగిలిపోయిందన్నారు.2023లో ప్రపంచ వ్యాప్తంగా 1.25 మిలియన్ మంది టీబీ వ్యాధితో మృత్యువాత పడ్డారన్నారు. టీబీని ముందుగా గుర్తించడం ద్వారా నయం చేయడానికి సాధ్యమవుతుందన్నారు.

మూగజీవాల దాహార్తి తీర్చడం అభినందనీయం


న్యూ నాగోలు కాలనీలో నీటి తొట్టెలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: వేసవి కాలంలో వీధి కుక్కలు, జంతువులు, పక్షుల దాహార్తి తీర్చేందుకు తొట్టెలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన న్యూ నాగోల్ కాలనీ రోడ్ నెంబర్ 10లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నీటి తొట్టెలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 50 నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాగ్స్ టీం సూపర్‌వైజర్ సాయి, నాయకులు జంగా రెడ్డి, సుందర్ నారాయణ, కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు


ఆలయ నూతన కమిటీ సభ్యులు

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ కోదండరాంనగర్ కాలనీలోని అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ గురువారం ఏర్పాటైంది. నూతన అధ్యక్షుడిగా లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ్ మూర్తి, కోశాధికారిగా హెచ్.వసంత్ రాజకుమార్, గౌరవ సలహాదారులుగా ఎస్‌టి చారి, బిజినేపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్‌రెడ్డి, జి. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా జె.రామకృష్ణ, ఎంవిఎల్ ప్రశాంత్ ఎన్నికయ్యారు. గురువారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో వారుప్రమాణ స్వీకారం చేశారు.